# వేటగాళ్ల విష ప్రయోగం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

అటవి శివారులో ఉండే ఆప్రాతంలో వరద కాలువ నిర్మాణంతో ఏర్పాడిన చిన్న గుంటలో దప్పిక తీర్చుకోవడానికి రాత్రిపూట వచ్చిన నెమళ్ళు వేటగాల్ల ఉచ్చుకు బలయ్యాయి. ఆగుంట చుట్టు దాన్యపు గింజలను, టామాటలు, పచ్చిమిర్చి ముక్కలతో విషపు గులికలను కలిపి ఉంచడంతో దాహార్థిని తీర్చుకోవడానికి వచ్చిన నెమళ్ళు విష ఆహారాన్ని తిని అక్కడిక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికారులకు సమాచారమందిచడంతో జగిత్యాల డిఎఫ్ఓ మల్లయ్య సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఖచ్చితంగా వేటగాల్ల పనేనని, సంఘటనకు బాద్యులైన వారిని అటవి శాఖ చట్టం పరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. సంఘటన సథ్థలాన్ని కోరుట్ల సిఐ రంగరాజు భాస్కర్, స్థానిక ఎస్ఐ కాశయ్యలు పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వణ్యప్రాణులను ఇలా వధించడం దురద్రుష్టకరమైన చర్య అని, దుశ్చర్యకు పాల్పడిన వారిని పట్టుకోవడానికి గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. వారి వెంట ఎఫ్ఆర్వో విజయేందర్‌రావు, డిఆర్వో శౌకత్‌అలి ఉన్నారు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆది శ్రీనివాస్

వేటగాల్ల ఉచ్చుకు బలైనా నెమళ్ళ విషయం తెలిసిన వెంటనే పిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పక్షిన నెమళ్ళతో పాటు వ్యణ్యప్రాణులను వధించడం దశ్చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. ఆయన వెంట జడ్పిటీసీ కుందారపు జలందర్, ఎంపిపి మకిలి ఇజ్రాయిల్, సర్పంచులు హుస్సెన్, నరేష్, మండల కోఆప్షన్ మెంబర్ యుసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న అతిసార...

మొదటిపేజీ తరువాయి

వైద్యం లభించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణాల్లో కూడా మంచినీటి సరఫరా సక్రమంగా లేదని జిల్లాకు చెందిన ఉనతవిద్యాశాఖ మంత్రి సమక్షంలో పలువురు ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేయడం ఇక్కడ గమనార్హం. పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి వనరులు పెంచాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లోని మంచినీటి బావుల్లో నీటిని క్లోరినేషన్ చేయాల్సి ఉంది. ఇదిలావుంటే జిల్లాలో అనేక చోట్ల డ్రైయినేజీ వ్యవస్థ సక్రమంగాలేదు. జిల్లా కేంద్రంలో 27డివిజన్ పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ నల్లాలనుంచి నీరు వృధాగా రోడ్డుమీదకు పోతోంది. దీన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. పట్టణంలో అనేక చోట్ల డ్రైయినేజీలను క్లీన్ చేయడంలేదు. పారిశుధ్యం పనులపై సరైన పర్యవేక్షణ కొరవడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాలో విస్తరిస్తున్న అతిసారవ్యాదిని నియంత్రించేందుకు జిల్లా అధికారులు యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది.

## రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు జిల్లా యంత్రాంగం తీసుకున్నట్లు యం.పీ. వివరించారు. జిల్లా సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉన్నందున ఈసమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానన్నారు. రైతుల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. లోక్‌సభ పరిధిలో అన్ని నియోజకవర్గాల సమగ్రాభివృద్ధికి ఒక ప్రణాళికను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. బీడీ కార్మికుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు యం.పీ వివరించారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. పెండింగ్ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. ఈవిలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ నేతకు అడుగడుగునా నీరాజనం



శ్రీధర్‌బాబుపై పూలు చల్లుతున్న దృశ్యం

మొదటిపేజీ తరువాయి

ఎండ వేడిమిని సైతం లెక్క చేయకుండా, తమ అభిమాన నాయకున్ని సాదరంగా ఆహ్వానించేందుకు గంటల కొద్ది వేచి ఉన్నారు. మొదటిసారిగా వరంగల్ జిల్లా నుండి కాటారం సరిహద్దు చేరుకోగానే వేలాదిమంది కార్యకర్తలతోపాటు భారీ సంఖ్యలో మహిళలు జేజేలు పలుకుతూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీపులో ఆయనతో పాటు పెద్దపల్లి ఎంపి వివేకానంద సరోజ దంపతులతో ర్యాలీ కొనసాగింది. ఓ వైపు బాణసంచా పేల్చుతూ, మరోవైపు భాజభజంత్రీలు మోగిస్తూ, ఇంకోవైపు మూడురంగులతో కూడిన కాగితాలు వెదజల్లుతూ, నృత్యాలు చేస్తూ, మహిళలు మంగళహారతులతో ఉన్నత విద్యాశాఖమంత్రి డి.శ్రీధర్‌బాబుకు మేడిపల్లి గ్రామం వద్ద స్వాగతం పలికారు. అడుగడుగునా ఆయన పూల వర్షం కురిపిస్తూ కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. బస్వాపూర్, కొత్తపల్లి వద్ద ఆ గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో కార్యకర్తలే కాకుండా జడ్పీటిసిలు సుగుణ, రాజమ్మలు ఒంటిపై కుంకమలు చల్లుకొని, నృత్యాలు చేశారు. వీరితోపాటు మార్కెట్‌కమిటీ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, జడ్పీటిసి సమ్మయ్య, మాదాటి నర్సయ్యలు సైతం కార్యకర్తలతో కలిసి చిందులేశారు. ప్రజాప్రతినిధుల నృత్యాలు చూసి ఉన్నత విద్యాశాఖ మంత్రి సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. జన సందోహంతో కొనసాగిన ర్యాలీలో శ్రీధర్‌బాబు ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగారు. ప్రజలు పూలదండలు, షాలువాలతో శ్రీధర్‌బాబును, ఎంపి వివేకానందను సత్కరించారు.

### మంత్రికి వెండి కిరీటం బహూకరణ

ఉన్నత విద్యాశాఖమంత్రి డి.శ్రీధర్‌బాబు ఆదివారం కాటారంకు వచ్చిన సందర్భంగా గుండ్రాతుపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఆయనకు వెండి కిరీటాన్ని బహూకరించారు. వికలాంగులు సైతం తన ప్రియతమ నాయకున్ని చూసేందుకు కష్టపడి ఎండలో రావడం గమనార్హం.

గుర్తు తెలియని వాహనం

## ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ధర్మారం రూరల్, ప్రభాతవార్త

ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ నుండి కొండాపూర్ వెళ్తున్న ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొనగా మల్లేష్ (30) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఇతనిని 108లో ఆస్పత్రికి తరలించినట్లు ఎస్.ఐ ప్రసాద్ రావు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన డిఎస్సీ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి

స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, తెలుగు, హిందీ విభాగాలకు పరీక్ష నిర్వహించారు. ఏళ్ళ తరబడి ఎంతో ఆశతో కష్టపడి చదివిన నిరుద్యోగ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలో మొత్తం 70 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు 14859 మంది నిరుద్యోగ స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 1007 మంది గైర్హాజరయ్యారు. ఆదివారం ఉదయం జరిగిన సూల్ అసిస్టెంట్ పరీక్షలకు 12449 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 11674 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న 775 మంది అభ్యర్థులు పరీక్షలు రాయలేదు. మధ్యాహ్నం నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పరీక్షలకు 3417 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు.వీరి కోసం 16 కేంద్రాలను ఏర్పాటు చేయగా 3185 మంది పరీక్షలు రాయగా, 232 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల సమయానికి ముందే చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన వారిని పరీక్షలు రాసేందుకు అనుమతించమని అధికారులు ముందే హెచ్చరించడంతో అభ్యర్థులు పరీక్ష సమయానికి ఆరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. డిఎస్సీ పరీక్షలను స్టేట్ నుంచి వచ్చిన పరిశీలకులు డాక్టర్ జె.విద్యాసాగర్, డిఇవో రమేశ్వరరాజు పర్యవేక్షించారు.

| కేటగిరి | దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు | పరీక్ష రాసిన అభ్యర్థులు | పరీక్షకు గైర్హాజరైన అభ్యర్థులు | శాతం |
|---|---|---|---|---|
| మాథ్స్(తెలుగు) | 3951 | 3688 | 263 | 93.34 |
| మ్యాథ్స్(ఉర్దూ) | 16 | 10 | 06 | 62.05 |
| ఫిజికల్ సైన్స్(తెలుగు) | 1850 | 1727 | 123 | 93.35 |
| ఫిజికల్ సైన్స్(ఉర్దూ) | 09 | 06 | 03 | 66.06 |
| బయాలాజికల్ సైన్స్ | 3845 | 3621 | 224 | 97.17 |
| బయాలాజికల్(ఉర్దూ) | 89 | 74 | 15 | 83.14 |
| సోషల్ స్టడీస్ | 2689 | 2548 | 141 | 97.75 |
| ఇంగ్లీష్(తెలుగు) | 781 | 704 | 77 | 90.14 |
| ఇంగ్లీష్(ఉర్దూ) | 09 | 08 | 01 | 88.88 |
| తెలుగు | 1089 | 1026 | 63 | 94.21 |
| హిందీ | 1538 | 1447 | 91 | 94.08 |

నామినేటెడ్ పదవులు

# ఎవరికి దక్కేను?

### మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డికి చైర్మన్ పదవి దాదాపు ఖరారు

ప్రభాతవార్త-ప్రతినిధి-కరీంనగర్

త్వరలో భర్తీ కానున్న నామినేటెడ్ పదవులపై పలువురు ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో వివిధ కార్పోరేషన్లు,ఇతర సంస్థలకు చెందిన దాదాపు 45 చైర్మన్లు సుమారు 280కుపైగా డైరెక్టర్లుగా నామినేషన్‌పైఐ భర్తీకి కసరత్తు మొదలైంది. ఈమేరకు జిల్లాల వారీగా పేర్లను పరిశీలిస్తున్నారు. జిల్లాలో గతంలో ఇద్దరు మంత్రులు,ఒక ప్రభుత్వ విప్‌తోపాటు మూడు చైర్మన్లు పదవులు జిల్లాకు దక్కాయి. అయితే ఈదఫా కేవలం ఒక్కరికే క్యాబినెట్ మంత్రిగా అవకాశం లభించింది. దీనితో గతంలో మాదరి జిల్లాకు చైర్మన్లు పదవులు పొందేందుకు కొందరు ఇప్పటికే తమ ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. జూన్‌నెల 16లోగా ఈ నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే జిల్లాకు చెందిన మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితుడు కావడంతో ఎలాగైనా వీరికి చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. వీరితోపాటు, జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడినవారికి ఈసారి పదవులు లభిస్తాయని భావిస్తున్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం చిత్తశుద్ధితో పనిచేసినవారికి గుర్తింపుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం లభించే అవకాశం ఉంటుందని ఈపార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు. అయితే ఈపదవులు ఆశించేవారిలో కొందరు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. జిల్లాకు చెందిన సీనియర్లతోపాటు,కొందరు నాయకులు కూడా తమకే పదవి వస్తుందని ఎవరికివారే ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే బొమ్మా వెంకటేశ్వర్లుపేరు ప్రచారంలో ఉంది. వీరితోపాటు మరో మాజీ ఎమ్మెల్యే కొండూరు సత్యన్నారాయణగౌడ్‌పేరుతోపాటు మరికొందరి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. జిల్లా నుంచి పదవులు ఆశించేవారిలో పదిమందికిపైగా ఉన్నారు. ఈనెలాఖిరిలోగా ఎవరికి పదవులు లభించేది తేటతెల్లం కానుంది.

## పిఆర్‌పి ఆశయాలను మెసం చేసిన 'తీగల'

కొత్తపెల్లి, మే 31, ప్రభాతవార్త

ప్రజారాజ్యం పార్టీ అశయాలను చిరంజీవి సామాజిక న్యాయనినాదాన్ని వేములవాడ జడ్పిటిసి తీగల రవీందర్‌గౌడ్ మోసం చేశాడని యువరాజ్యం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి.ఆరీఫ్, నాయకులు హరిప్రసాద్, బి.మధులు ఒక ప్రకటనలో ఆరోపించారు. పిఆర్‌పి నుంచి వేములవాడ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేసిన తీగల జడ్పిచైర్మన్ పదవి కోసం ఊసరవెల్లి వలే పార్టీ మార్చాడని పేర్కొన్నారు. ఆరునెలల పదవి కోసం ప్రజలను మోసం చేశాడని వెంటనే క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.